క్లుప్తంగా

నేడు నడిగూడెంకు మంత్రి ఉత్తమ్ రాక

నడిగూడెం : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంగళవారం నడిగూడెంలోని శ్రీకొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్‌లో నడిగూడెం, మోతె, మునగాల, అనంతగిరి మండలాల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

కోదాడ : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు జానిమియా అన్నారు. సోమవారం కోదాడ టీఎన్‌జీఓ యూనిట్ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓ భవన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి దున్నా శ్యామ్, కోదాడ అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, పద్మ, పోటు వెంకటేశ్వరరావు, అనంతరావు, శేఖర్, హుస్సేన్, రామచంద్రరావు, ఖాన్, సాయికృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సాముల రాంరెడ్డి, తదితరులు

మేళ్లచెరువు : మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రామాలయం నిర్మాణానికి సోమవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, తిరుమలతిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు సాముల రాంరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పోశం వెంకటరెడ్డి, శ్రీను, గ్రామస్తులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంటైనర్‌ను ఢీకొట్టిన కారు.. నలుగురికి గాయాలు

మోతె : ముందు వెళ్తున్న కంటైనర్‌ను కారు ఓవర్ టేక్ చేయబోయి అదుపుతప్పి ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మోతె మండల కేంద్రం శివారులో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం పట్టణంలోని రామన్నపేట కాలనీకి చెందిన ఎండీ.అఫ్రోజ్, ఎస్‌కె.సిరాజ్, ఎస్‌కె.నుస్రత్, ఎస్‌కె.అత్తార్‌బీ ఉదయం పది గంటలకు కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు మోతె మండల కేంద్రం సమీపంలోకి రాగానే ముందుగా వెళ్తున్న కంటైనర్‌ను ఓవర్ టేక్ చేయబోయి అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

హరితహారం మొక్కలు దగ్ధం

మోతె : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సోమవారం రైతు తాటికొండ వెంకటరెడ్డి తన వ్యవసాయ భూమిలో చెత్త తగలబెడుతుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న హరితహారం మొక్కలకు మంటలు అంటుకొని దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి కవిత వాటర్ ట్యాంకర్‌తో మంటలు ఆర్పించారు. హరితహారం దగ్ధమవడానికి కారణమైన రైతుకు పంచాయతీ కార్యదర్శి రూ.రెండు వేలు జరిమానా విధించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు సబ్‌స్టేషన్ పరిధిలో గల వెలిదండ ఫీడర్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు వెలిదండ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రావిరాల నగేష్ సోమవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేరేడుచర్ల మండలంలో..

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామంలో గల 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల నేరేడుచర్ల టౌన్-1, గడ్డిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని మేడారం, బక్కయ్యగూడెం ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించనున్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చెరువు మట్టి.. చేనుకు పుష్టి

- పొలాల్లో చెరువు మట్టి పోస్తున్న రైతులు
- నల్ల మట్టి తోలకంతో తగ్గుతున్న రసాయన ఎరువుల వాడకం
- పెరుగుతున్న పంట దిగుబడి



యల్లాపురంలో చెరువు మట్టిని ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయ భూములకు తరలిస్తున్న రైతులు



వ్యవసాయ భూమిలో కుప్పలుగా పోసిన చెరువు మట్టి

పాలకవీడు : ప్రస్తుత వ్యవసాయం రసాయనాల మయమైంది. రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో సాగు భూములు తన సహజ స్వభావాన్ని కోల్పోతున్నాయి. సేంద్రియ కర్బనాలు, పోషకాలు అంతకంతకూ పడిపోతున్నాయి. చెరువు మట్టితోనే సాగు భూములకు సహజ స్వభావం తిరిగి వస్తుందని రైతులు భావిస్తున్నారు. దీంతో పాలకవీడు మండలంలో చెరువు మట్టిని వ్యవసాయ భూములకు తరలిస్తున్నారు. ప్రస్తుతం సాగు పనులు లేకపోవడంతో రైతులు మట్టిని తోలే పనిలో నిమగ్నమయ్యారు. అయితే ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటి మండలంలోని చెరువులు కుంటలు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెరువు పూడికతీత పనులు చేపట్టారు. ఆ మట్టిని రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు తరలిస్తున్నారు. దూర ప్రాంత రైతులకు ఖర్చు అధికంగా ఉన్నా నల్లమట్టి తోలకానికి ఆసక్తి చూపుతున్నారు.

చెరువు మట్టిలో పోషక విలువలు..

చెరువు మట్టిలో పోషక విలువలు అధికంగా ఉంటాయి. నల్ల మట్టిలో సేంద్రియ కర్బనం, సూక్ష్మ పోషకాలు మెండుగా ఉండడంతో మొక్కలు రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటాయి. రైతులకు రసాయన ఎరువుల వాడకం తగ్గి పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. దీంతో పంట దిగుబడులు పెరుగుతాయి. అందుకే రైతులు ఎక్కువ శాతం చెరువులోని పూడిక మట్టిని తరలిస్తున్నారు.

పంట దిగుబడి పెరిగింది



గత యాసంగి సీజన్‌లో రెండు ఎకరాల్లో చెరువు మట్టిని తోలాను. దీంతో యూరియా, పురుగుమందుల వాడకంతో పాటు పురుగు మందుల వాడకం తగ్గింది. గతంలో కంటే పంట దిగుబడి పది బస్తాలు పెరిగింది. ప్రస్తుతం చెరువు ఎండిపోవడంతో మరో మూడు ఎకరాల్లో చెరువు మట్టి తోలుతున్నాం.

– రాజశేఖర్, రైతు, యల్లాపురం

భూసారం పెరుగుతుంది

చెరువు మట్టిలో అధిక శాతం సేంద్రియ కర్బనాలు, సూక్ష్మ పోషకాలు ఉంటాయి. నల్లమట్టి పోసి ఇసుక, దుబ్బ నేలల్లో మంచి పంటలు పండించవచ్చు. నల్లమట్టిలో తేమ ఎక్కువగా ఉండడంతో పంటకు నీటి నిల్వలు బాగా అందుతాయి. ఎరువులా ఉపయోగపడుతుంది. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలితాలు సాధిస్తారు.

– వెంకటేష్, వ్యవసాయ విస్తరణాధికారి, పాలకవీడు

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఆర్డీఓ వేణుమాధవరావు



మోతెలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

మోతె : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. మోతె మండల కేంద్రంలో మహిళా సంఘం, సిరికొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి కాంటాలు వేయించాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీటి వసతి, టెంట్ సౌకర్యం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. 17 శాతం మ్యాచర్ ఉన్న ధాన్యానికి గ్రేడ్ ఏ ధర వస్తుందన్నారు. మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ సంఘమిత్ర, ఆర్ఐ మన్సూర్‌అలీ, వ్యవసాయధికారిని అరుణ, ఏఈఓ మౌనిక, ఏపీఎం వెంకయ్య, సీసీలు, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

సీఎంఆర్ ఇవ్వడంలో జాప్యం చేస్తే చర్యలు

- ఆర్డీఓ సూర్యనారాయణ



తమ్మరలోని మిల్లును తనిఖీ చేస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడరూరల్ : మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వడంలో జాప్యం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆర్డీఓ సూర్యనారాయణ హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణ పరిధిలోని వసుంధర, ధనలక్ష్మి, జయలక్ష్మి, కన్యాకాపరమేశ్వరి రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం తీసుకున్న మిల్లుల యాజమాన్యాలు వారికి ఇచ్చిన గడువు లోగా ప్రభుత్వానికి సీఎంఆర్ అందివ్వాలని అన్నారు. డివిజన్ పరిధిలో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న అన్ని మిల్లుల్లో తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో డీటీ సీఎస్ రాంరెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ గ్రామోత్సవం



ధ్వజస్తంభాన్ని ఊరేగిస్తున్న భక్తులు

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో ప్రతిష్ఠించబోయే ధ్వజస్తంభ గ్రామోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామాలయంలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ మేనిఫెస్టో.. అబద్ధాల పుట్ట

నేరేడుచర్ల : బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు విమర్శించారు. సోమవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో ఎలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ 370 సీట్లు గెలవాలని లక్ష్యంగా ముందుకెళ్తుందని, దీని వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఎ.లక్ష్మి, సింహాద్రి, సత్యం, వెంకట్, శ్రీను ఉన్నారు.

సీఐఎస్ఎఫ్ బలగాల కవాతు

నడిగూడెం : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు సమస్యాత్మక గ్రామాలైన తెల్లబల్లి, చాకిరాల, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట తండా, త్రిపురవరం గ్రామాల్లో సీఐఎస్ఎఫ్ బలగాలతో స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం త్రిపురవరంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్ రవికి నివాళి



గుండు రవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

కోదాడ : ఫొటోగ్రఫీలో ఎందరికో మెళకువలు నేర్పించిన గుండు రవి అకాల మృతి కోదాడ ఫొటోగ్రఫీకి తీరని లోటని పలువురు ఫొటోగ్రాఫర్‌లు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుండు రవి సంతాప సభను సోమవారం కోదాడలోని వర్తక సంఘం భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫొటోగ్రాఫర్లు రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్, లక్ష్మణ్, బొమ్మల వెంకన్న, బసవయ్య, మయూరి రామకృష్ణారెడ్డి, సప్తగిరి, నరసింహ, శేషు, ఎస్ఎస్ శ్రీను, నరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా ప్రపంచ కళా దినోత్సవం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని జ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాలలో సోమవారం ప్రపంచ కళా దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, శ్రీనివాస్‌రావు, సూర్యనారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, ఉపేందర్‌రావు, ఉపాధ్యాయులు నాగరాజు, సాయికుమార్, ఖాసీం, మహేష్, ఓం ప్రకాశ్, మహేష్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల కేంద్రంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల మానసిక దివ్యాంగుల కేంద్రంలో కస్తూరి వెంకటేశ్వరరావు మూడవ వర్ధంతి సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి సత్యవతి, జగత్‌కుమార్, డాక్టర్ మౌనిక, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



మంచ్యాతండాలో తాగునీటి బోరు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న అధికారులు

మఠంపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఎంపీడీఓ జానకిరాములు పరిశీలించారు. మంచ్యాతండాలో తాగునీటి బోరు మరమ్మతు పనులు, భీల్యానాయక్‌తండా, నిమ్మతండాల్లో అంగన్‌వాడీ కేంద్రం, నర్సరీ, పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి దరిచేరకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గోశాలకు గ్రాసం అందజేత



గోశాలకు గ్రాసం అందజేస్తున్న దాతలు

గరిడేపల్లి : మఠంపల్లి మండలంలోని మట్టపల్లిలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న గోశాలకు గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన కొలిపాక వెంకన్న– కవిత దంపతులు సోమవారం ట్రాక్టర్ గడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి, పుట్ట బక్కయ్య, నాగయ్య, శ్రీనివాస్, వీరస్వామి, నర్సయ్య, కాశయ్య, భక్తులు పాల్గొన్నారు.

కోదాడలో మరోసారి రికార్డు సృష్టించాలి

- ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి



ఎన్నికల సమావేశం నిర్వహించబోయే స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తదితరులు

కోదాడ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ తీసుకొచ్చి మరోసారి రికార్డు సృష్టించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన మెజార్టీని మించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ నెల 18న కోదాడలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం 18న సమావేశం నిర్వహించే డేగ బాబు ఫంక్షన్ హాల్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జయవీర్‌రెడ్డి పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పామినేని ప్రమీల, ఎంపీపీ మల్లెల రాణి, పారా సీతయ్య, భూత్కూరి వెంకటరెడ్డి, ఈదుల కృష్ణయ్య, డేగ బాబు, డేగ శ్రీధర్, మండలపు శేషు పాల్గొన్నారు.

మండల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా



శివరాత్రి నగర్‌లో తాగునీటి సమస్యను ఎంపీపీకి వివరిస్తున్న ప్రజలు

చిలుకూరు : మండల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా, అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు ఆర్టీసీ అధికారులను కోరారు. సీతారాంపురం నుంచి నారాయణపురం వరకు బీటీ రోడ్డు రెన్యువల్‌కు నిధులు మంజూరయ్యాయని అయినా పనులు చేపట్టలేదని, తక్షణమే పనులు ప్రారంభించాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా పంచాయతీ రాజ్ అధికారి లక్ష్మారెడ్డిని కోరారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత, సిబ్బంది నిర్లక్ష్య ధోరణిపై సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనంపై చర్చ జరిగింది. మందుల కొరత ఎందుకొచ్చిందని, ఈ విషయంపై సాక్షిలో కథనం వచ్చిందని డాక్టర్ నవ్యను జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా ప్రశ్నించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం మందులు సరిపడా ఉన్నాయని ఆమె వివరణ ఇచ్చారు. కాగా, ఎన్నికల కోడ్ ఉండడంతో సమావేశం సాదాసీదాగా జరిగింది. సర్పంచ్‌లు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పూర్తిస్థాయిలో సమావేశం దృష్టికి రాలేదు. 11 మంది ఎంపీటీసీలకు గాను ఆరుగురే హాజరయ్యారు. చిలుకూరు గ్రామ శివారులోని శివరాత్రినగర్‌లో తాగునీటి సమస్య ఉందని, సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు సమావేశం అనంతరం ఎంపీపీని కోరారు. మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి పైపులైన్ ఏర్పాటు చేసి రెండు రోజుల్లో నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ



హుజూర్‌నగర్ : అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

హుజూర్‌నగర్ : అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక సిబ్బంది అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం హుజూర్‌నగర్‌పట్టణంలోని పాత బస్టాండ్‌లో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై కరపత్రాలు, క్యాలెండర్ల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 101కు ఫోన్ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరావు, రవిబాబు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, సైదులు, శ్రీను, నాగరాజు, గురవయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్స్ పరిశ్రమలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు పరిశ్రమలోని సిబ్బంది, కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, పర్సనల్ జీఎం నాగేశ్వరరావు, సేఫ్టీ డీజీఎం సూర్యనారాయణ, అగ్నిమాపక కేంద్ర అధికారి లక్ష్మయ్య, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలో 17 స్థానాల్లోనూ బీజేపీ గెలవబోతుంది

- నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : విజయ సంకల్ప సమ్మేళనంలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి



కోదాడలో ప్రచారం నిర్వహిస్తున్న నల్లగొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణలో 17 స్థానాల్లోనూబీజేపీ గెలవబోతుందని బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ప్రభారి చాడ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నియోజకవర్గ విజయ సంకల్ప సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ 400 స్థానాలు, రాష్ట్రంలో 17 స్థానాల్లో గెలుస్తుందని, దాంట్లో నల్లగొండ కూడా ఉందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచి చేసిందేమీ లేదని ఆరు గ్యారంటీలు అరవై అబద్ధాలు అని విమర్శించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ సర్వే చూసిన బీజేపీ వైపే ఉన్నాయని, అభివృద్ధిలో 2014కు ముందు 17 స్థానంలో ఉన్న భారత్ నేడు 4వ స్థానానికి ఎదిగిందని, దానికి కారణం మోదీ అని తెలిపారు. ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్ల శ్రీలత, అసెంబ్లీ ప్రభారి రమేష్, రాష్ట్ర కన్వీనర్ నాగేష్, అసెంబ్లీ కన్వీనర్ నరేష్, కోకన్వీనర్ వీరబాబు, కోఆర్డినేటర్లు పి.విజయ్, టి.శ్రీను, ఉమామహేశ్వర్‌రావు, నరినాయక్, బాల వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, కె.శేషగిరిరావు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీని మరోసారి ప్రధానిని చేయాలి

కోదాడ : దేశ సమగ్రత, అభివృద్ధి కోసం మోదీని మరోసారి ప్రధానిని చేయాలని నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కోరారు. సోమవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని గడిచిన పది సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మోదీకే దక్కుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ స్థానంలో బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూనె సులోచన, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవేటి శ్రీనివాస్, అక్కిరాజు యశ్వంత్, అంజియాదవ్, సాతులూరి హనుమంతరావు, యాద రమేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి తెలుగు రాష్ట్రాల రెడ్డి సోదరులు సహకరించాలని సత్రం కమిటీ చైర్మన్ సాముల వెంకటేశ్వరరెడ్డి కోరారు. సత్రం మొదటి అంతస్తులో రూ.50 లక్షలతో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు సోమవారం కమిటీ సభ్యులతో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మే నెలలో జరిగే శ్రీస్వామివారి వార్షిక కల్యాణం నాటికి స్లాబ్ లెవల్ పూర్తిచేసేందుకు రెడ్డి సోదరులు విరాళాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఫంక్షన్ హాల్ పూర్తయితే కల్యాణాలు, శుభకార్యాలు జరుపుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, కోశాధికారి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ అన్నెం శౌరెడ్డి, కోటిరెడ్డి, రాంరెడ్డి, చౌదరిరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేత



పండ్లు, పౌష్టికాహారం ప్యాకెట్లతో గర్భిణులు, బాలింతలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని 15 మంది గర్భిణులు, బాలింతలకు సోమవారం అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు, డ్రై ఫ్రూట్స్, పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎవరు ఆపదలో ఉన్నా అసోసియేషన్ ఆధ్వర్యంలో తమవంతుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, స్థానికులు దయాకర్, కల్యాణ్, ఇమ్మానియేల్, ఇర్మియ, ఏసు రత్నం, డేవిడ్, రాము, అశోక్, బెంజిమెన్ జాన్‌వెస్లీ, రాజేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నెలో చెలరేగిన మంటలు



మంటలు ఆర్పుతున్న జీపీ సిబ్బంది, గ్రామస్తులు

నేరేడుచర్ల: పెంచికల్‌దిన్నె గ్రామంలో మసీదు వెంట ఎండిపోయిన వాగులో సోమవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాగుకు ఇరువైపులా ఉన్న గృహాలకు మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికులు మంటలను ఆర్పివేశారు. ఎలాంటి నష్టం వాటిల్లకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

దురాజ్‌పల్లి : జిల్లాలో మాస్ లైన్ పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పెరుమాళ్ల భాస్కర్ మాస్ లైన్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.